లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి

టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 28 : రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం వివిధ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణ, నీటి పారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇచ్చే నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన పేదలందరికీ రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లు అందించాలని తెలిపారు. ఇండ్ల జాబితా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముందుగానే రుతుపవనాలు రావడం వల్ల వర్షాలపై అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ, నీటి పారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

మహిళా శక్తికి ప్రధాని గుర్తింపు

సంగారెడ్డి కలెక్టరేట్, మే 28 : మహిళా శక్తికి ప్రధాని నరేంద్రమోదీ గుర్తింపు ఇచ్చారని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో జిల్లా మహిళలను స్కై వారియర్స్‌గా గుర్తించడం చాలా ప్రోత్సాహకరంగా ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, ఇందిరా మహిళా శక్తి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపన్యాసంలో సంగారెడ్డి మహిళల గురించి స్కై వారియర్‌గా అభివర్ణించడం గొప్ప విషయమన్నారు. జి ల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 33 మంది మహిళలు డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోగా అందులో 28 మంది మహిళలు అర్హత సాధించారన్నారు. డ్రోన్ శిక్షణ పొందిన మహిళలకు నెలకు దాదాపు రూ. 10వేలు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డీఏ పీడీ జ్యోతి, అదనపు డీ ఆర్డీఏ జంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షల అనంతరం సాగు చేసుకోవాలి

గుమ్మడిదల, మే 28 : భూసార పరీక్షలు చేసిన అనంతరమే ఏ పంటలు సాగు చేసుకుంటే అధిక దిగుబడి వస్తుందో ఆ పంటలనే సాగు చేసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ హేమలత తెలిపారు. బుధవారం గుమ్మడిదల, కానుకుంటలోని రైతువేదికలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు పటాన్‌చెరు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమగ్ర పౌష్టిక ఆహార ప్రాముఖ్యతపై అవగాహన, మనం తినే ఆహారంలో ఎంత వరకు న్యూట్రిషయన్లు ఉండాలో వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పల్లవి, డాక్టర్ ప్రవంతి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, వర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి రాజ్‌కుమార్, ఏఈవో నిఖిత, వ్యవసాయ శాఖ విద్యార్థులు మహేశ్, కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

రాయికోడ్, మే 28 : మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షకాలం ప్రారంభం కావడంతో మండ ల స్థాయి, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బంది అందుబాటులో ఉండాలని, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. నేటి నుంచి ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ యువకులు రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను తెలుపాలన్నారు. ముఖ్యంగా పరిశుధ్యంపై ప్రతి ఒక్కరికీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించడం లేదని వారికి హెచ్చరికలు చేశారు.

సైనికులకు సన్మానం

జోగిపేటలో సైనికులను సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు

అందోల్, మే 28 : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అందోల్ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం జోగిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సైనికులను ఘనంగా సన్మానించినట్లు అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు చేసే త్యాగాలు మరువలేనివన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో శత్రు దేశంలో ఉగ్రవాదులను మట్టుపెట్టి పాకిస్తాన్ గుణపాఠం చెప్పారని మెచ్చుకున్నారు. ప్రతి యువకుడు సైనికులను ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణకు ముందుకు రావాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులను సైతం సన్మానించారు. సైనికుల జిల్లా సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సదాశివగౌడ్, నవీన్ గౌడ్, శ్రీరాములు, పాండురంగం, రత్నం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

'భూ' లబ్ధిదారులకు పరిహారం

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి

గుమ్మడిదల, మే 28 : గతంలో పేద రైతుల ఉపాధి కోసం అందజేసిన అసైన్డ్‌భూమిని ఇండస్ట్రీయల్ పార్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దీనికి అసలైన లబ్ధిదారులకు పరిహారం అందజేయనున్నట్లు ఆర్డీవో రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 109 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పార్కు కోసం కేటాయించడంతో సర్వే చేస్తున్నామని ఆర్డీవో తెలిపారు. బు ధవారం ఆర్డీవోతో పాటు తహసీల్దార్ పరమేశం , జిల్లా సర్వేయర్లుతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలోని 109 సర్వే నెంబర్ అసైన్డ్ భూమి 157 ఎకరాలు ఉందన్నారు. ఇందులో గతంలో అప్పటి సర్కార్ గుమ్మడిదలలోని 98 మంది పేద రైతులకు అసైన్డ్‌భూమిలో పట్టాలు అందజేసిందన్నారు. ప్రస్తు త ప్రభుత్వం ఇటీవల ఈ అసైన్డ్‌భూమిని ఇండస్ట్రీయల్ పార్కు కోసం స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. ఇండస్ట్రీయల్ పార్కును కేటాయించడానికి ముందు ఆ అసైన్డ్‌భూమిలో పట్టాలు పొందిన అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి రాష్ట్ర ప్రభు త్వ ద్వారా పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు క్షేత్ర స్థాయిలోనే ఉండి సర్వే పూర్తి చేయాలని ఆర్డీవో ఆదేశించారు.

గీతంలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం

గీతంలో మాట్లాడుతున్న ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు

పటాన్‌చెరు రూరల్, మే 28 : గీతంలో ఉత్తమ ఉద్యోగులను అవార్డులతో గౌరవించుకునేందుకు నిర్వహించిన ముదిత 3.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్య విభాగం బుధవారం నిర్వహించిన ముదిత 3.0 లో ఉత్తమ సేవలు అందజేసిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అవార్డుతో పాటు బహుమతులు అందజేసి వారి సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉద్యోగుల్లో ఉల్లాసం నింపారు. అనంతరం ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీ వీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ గీతంను ముందుకు నడిపించే ఐక్యత భాగస్వామ్యాన్ని తప్పకుండా అమలు చేద్దామన్నారు. గీతం ఉద్యోగుల మధ్య ఉద్యోగ బాధ్యతలకు మించి సంస్థపై ప్రేమ ఉందన్నారు. గతేడాదిగా చేపట్టిన కీలకమైన మైలురాళ్లు, విజయాలను వార్షిక నివేదికలో వివరించారు. అందరు సేవా స్ఫూ ర్తితో, సమన్వయంతో పనిచేస్తే గీతం సంస్థ విలువలు మరింత పెరుగుతాయని తెలిపారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

హగ్గేల్లిలో ఎరువుల దుకాణంలో విత్తనాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి లావణ్య, ఎస్సై సుజీత్

హత్నూర,మే 28 : నకిలీ విత్తనాలపై అ ప్రమత్తంగా ఉండాలని హత్నూర వ్యవసాయఅధికారి శ్రీనివాస్‌రావు సూచించారు. బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్‌లోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను స్థానిక ఎస్సై శ్రీధర్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లోకి వచ్చే నకిలీ విత్తనాలపట్ల డీలర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నా రు. ఎస్సై శ్రీధర్ రెడ్డి మా ట్లాడుతూ నకిలీవిత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరిం చారు.

అందోల్‌లో..

అందోల్, మే 28 : నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పాండుగౌడ్, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి అన్నారు. జోగిపేటలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. వ్యాపారులు ఈ –పాస్ మిషన్ ద్వారా రైతులకు ఎరువులు అందించాలని అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, మే 28 : కల్తీ విత్తనాలు, ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ మండల వ్యవసాయాధికారి లావణ్య, జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్సై సుజీత్ హెచ్చరించారు. జహీరాబాద్ పట్టణంలోని శ్రీ రాం, జహీరాబాద్ మండలంలోని హుగ్గేల్లి గ్రామంలోని ధనలక్ష్మి ఎరువులు, విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న ఎరువులు, పలు రకాల విత్తనాలు, క్రిమిసంహారక మందులకు సంబంధించిన స్టాక్ రికార్డులను పరిశీలించారు. దుకాణంలో ఉన్న విత్తనాలు, ఎరువులు స్టాక్, ధరల సూచిక బోర్డును తప్పనిసరిగా పెట్టాలన్నారు. వానకాలం సీజన్‌కు రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలను విక్ర యించాలని సూచించారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మన్‌సాన్‌పల్లిలో ఒక శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కొండాపూర్, మే 28 : సంగారెడ్డి పట్టణంలోని పలు వివాహ వేడుకల్లో బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మన్‌సాన్‌పల్లి మాజీ సర్పంచ్ అనితా నర్సింహులు కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లేపల్లిలో ఇటీవల వివాహం చేసుకున్న నూతన వధూవరులు దత్తసాయి స్రవంతిలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆశీర్వదించారు. అక్కడి నుంచి సంగారెడ్డిలో మారేపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి కూతురు నూతన వస్త్రాలంకరణ సందర్భంగా ఆయన గృహంలో వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కొండాపూర్ మండల అధ్యక్షుడు మ్యాకం విఠల్, మాజీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు రాంచంద్రయ్య, రుక్మొద్దీన్, గోవర్ధన్‌రెడ్డి, శ్యాంరావు, సత్యనందం, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గౌరి రెడ్డి శ్రీధర్‌రెడ్డి, అర్జున్ నాయక్, ప్రేమనందం, ప్రకాశ్, నర్సింహులు, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

పటాన్‌చెరులో మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

పటాన్‌చెరు, మే 28 : వాన దంచికొట్టడంతో పటాన్‌చెరు, అమీన్‌పూర్, పటేల్‌గూడలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడారు. పలు కాలనీలో ఇండలోకి వరద నీరు చేరింది. బుధవారం ఉదయం పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పటాన్‌చెరులో 5.6 సెం. మీటరు వర్షపాతం, రామచంద్రపురంలో 8 సెంమీటర్ల వర్షపాతం నమోదైంది. పటాన్‌చెరులోని శాంతినగర్, వెంటేశ్వర్ కాలనీ, లక్కడొడ్డి కాలనీలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించి డ్రైనేజీలు, మ్యాన్‌హోళ్లు పరిశీలించారు. డ్రైనేజీలు నిండిపోవడంతో వరద రోడ్లపై నిలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాలు పడే సమయంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. డ్రైనేజీలో ఉన్న చెత్తను తొలిగించాలని జీహెచ్ఎంసీ డాక్టర్ విజయ్, మేనేజర్ అరణ్, పారిశుధ్య సూపర్ వైజర్ పవన్‌లకు పలు సూచనలు చేశారు. పటేల్‌గూడలో బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పలు కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వర్షానికి కొన్ని కాలనీలో ఇండ్లులోకి వరద ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇస్నాపూర్‌లో పెట్రోల్ బంక్ తనిఖీ

పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

పటాన్‌చెరు రూరల్, మే 28 : ఇస్నాపూర్ జాతీయ రహదారిపై ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ డీలర్ పృథ్వి ఫిల్లింగ్ స్టేషన్‌లో హోండా వాహనంలో పెట్రోల్ పోయించాడు తక్కువ వచ్చిందని బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పరిశీలించిన జిల్లా సివిల్ సప్లై అధికారిణి బాల సరోజ, జిల్లా లీగల్ మెట్రోలజీ శాఖ అధికారి అనిల్ కుమార్ పృథ్వి ఫిల్లింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఇందనం నింపే యంత్రం (డిస్పెనింగ్ యూనిట్) సీల్ తొలిగించి ఉండటం గమనించిన అనిల్ కుమార్ డిస్పెన్సింగ్ యూనిట్‌ను సీజ్ చేశారు. బుధవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో పృథ్వి ఫిల్లింగ్ స్టేషన్‌లో ద్విచక్రవాహనంలో పెట్రోల్ పోయించుకున్న వినియోగదారుడికి అనుమానం వచ్చి మరోమారు ట్యాంక్ నింపాలని పెట్రోల్ పోసే సిబ్బందిని కోరాడు. రెండు మార్లు వేసిన పెట్రోల్ మొత్తం 6.4 లీటర్లుగా రావడంతో ఖంగుతిన్నాడు. ట్యాం క్ కెపాసిటీ 5.3 ఉండగా ఒక లీటర్ అదనంగా ఎలా వేశావని సిబ్బందితో ఆగ్రహం వ్యక్తం చేశాడు. పెట్రోల్ తక్కువ పోస్తున్నారని పెట్రోల్ బంక్ మేనేజర్‌కు ఫిర్యాదు చేయగా, అతడు వినియోగదారుడితో బాధ్యతారాహిత్యంగా మాట్లాడాడు. న్యాయం జరగకపోవడంతో వినియోగదారుడు వెంకటయ్య అధికారులకు ఫిర్యాదులు చేశారు. స్పందించి వచ్చిన అనిల్ కుమార్ తనిఖీల్లో ఒక డిస్పెన్సింగ్ యూనిట్‌లో సీల్ లేకుండా పోవడం చూసి దానిపై యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. సివిల్ సప్లై బృందం పెట్రోల్ బంక్‌కు వచ్చిన పెట్రోల్, డీజిల్ క్వాంటిటీ, క్వాలిటీపై దర్యాప్తు చేస్తున్నారు. ఇందనంలో తేడా కనిపిస్తే చర్యలుంటాయని వారు తెలిపారు.

క్షయ నిర్మూలన అందరి బాధ్యత

జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

కంది పీహెచ్‌సీలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

కంది, మే 28 : క్షయవ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రిదేవి అన్నారు. బుధవారం కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (టీబీ ముక్త్ భారత్) పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా ను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం దగ్గు ఒక్కటే టీబీ లక్షణం కాదన్నారు, బరువుతగ్గడం, ఆకలి మందగించడం, సాయంత్రం జ్వరం వంటి సమస్యలున్న వారు వెంటనే సంబంధిత ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే మెడిసన్ కోర్సు వాడుతూ పోషకాహారం తీసుకోవాలన్నారు. జిల్లాలో టీబీ ముప్పు ఉన్న ప్రజలను గుర్తించి వ్యాధిని పూర్తిగా అంతం చేసేందుకు ప్రతేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కంది పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోహీర్‌లో..

కోహీర్, మే 28 : క్షయ వ్యాధి నివారణకు కృషి చేద్దామని మండల వైద్యాధికారి డాక్టర్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచిరెడ్డిపల్లి, కొత్తూర్(డి) గ్రామంలో టీబీ రహిత తెలంగాణ నిర్మాణం ప్రజలకు అవగాహన కల్పించారు. నిరంతరంగా దగ్గు రావడం, తెమడలో రక్తం పడడం, ఊపిరి ఆడకపోవడం, రాత్రి చెమటలు పట్టడం, శరీరంలో 15 రకాల మార్పు కనిపిస్తాయన్నారు. వెంటనే వైద్యులను సం ప్రదించాలని సూచించారు. అధికారులు శ్రీనివాస్ రెడ్డి, కావేరి, విమల, షకీల్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొంటాం..

ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న మేనేజర్ అంజనేయులు

చౌటకూర్, మే 28 : రైస్ మిల్లులు లారీలను ఆన్‌లోడ్ చేయకపోవడం వల్లనే లారీల కొరత ఏర్పడుతుందని డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బిజినెస్ మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రమైన చౌటకూర్‌లో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగి సీజన్‌కు సంబంధించి 3,081 మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొంటున్నామని స్పష్టం చేశారు. జిల్లాలోని 31 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు పర్యవేక్షకుడు వంశీ, సిబ్బంది కిరణ్, అశోక్, రైతులు పల్నాటి మల్లికార్జున్‌గౌడ్, బుచ్చాగౌడ్ పాల్గొన్నారు.

జనము విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

రైతులకు జనుము విత్తన బస్తా అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి

జహీరాబాద్, మే 28 : జనుము విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని న్యాల్‌కల్, హద్నూర్ గ్రామాల్లోని ప్రా థమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు చైర్మన్ సిద్ధిలింగయ్యస్వా మి, జగన్నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయా గ్రామాల్లోని డీసీఎంఎస్, పీఏసీఎస్ కేంద్రాల్లో రైతులకు జనుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జను ము విత్తనాలను వాడటం వల్ల భూసారంతో పా టు పంటలకు అధిక దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. మండల వ్యవసాయాధికారులు అ వినాశ్ వర్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిలు, రైతులు పా ల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను శిక్షించాలి

దళిత సంఘాల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్, మే 28 : నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామంలో గత నెల 11న బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలనే డిమాండ్‌తో దళిత సంఘాల ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపిన సందర్భంగా వారు మాట్లాడారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకోవడంలో పోలీసులు జాప్యం చేయడం సరికాదన్నారు. విచారణను వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌నాయక్, విశ్వనాథ్, వెంకటేశం, అంజాగౌడ్, నర్సింహులు, ఆయా సంఘాల నాయకులు గణపతి, పండరి, భీమసేన తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం..

కేసీఆర్ కప్ విజేతకు బహుమతి అందిస్తున్న రాహుల్ కిరణ్

ముని పల్లి,మే 28 : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంటి రాహుల్ కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దగోపులారంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు అందజేశారు. విజేత బుదేరా,రన్నర్‌గా పెద్దగోపులారం జట్టు నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిపల్లి మాజీ ఎంపీపీ శైలజాశివశంకర్, మం డల ప్రధాన కార్యదర్శి శశికుమార్,యువత అధ్యక్షుడు ఆనంద్ రా పు, సీనియర్ నాయకులు బండారి పాం డు,మాజీ సర్పంచ్‌లు రమేశ్, శ్రీనివాస్, శంకర్, కీర్తికుమారి, నాయకులు భాగయ్య,శంకరయ్య,ఆంజనేయులు, విఠల్, చెన్నవీరయ్య, ఖధీర్, సుల్తాన్, నాగారాజు, ఇంద్రారెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీనివాస్, సురేశ్, అప్సర్, కార్తీక్, అ శోక్,చిన్న అంజయ్య, బక్కన్న, రాజు, ప్రదీప్‌రాజు,తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు పంపిణీ

అంగన్‌వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేసిన అధికారులు

కంది, మే 28 : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు బుధవారం సీలింగ్ ఫ్యాన్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 17 అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపీవో మహేందర్‌రెడ్డి, సీడీపీవో జయరాం నాయక్‌లు అంగన్‌వాడీ టీచర్లకు ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎంఎస్‌వో, డీఐసీ జీఎం తుల్చానాయక్ సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్లను అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 33 అంగన్‌వాడీ కేంద్రాలకు 17 కేంద్రాల్లో ఫ్యాన్లు లేనందున వాటిని అందజేశామన్నారు. మరో ఐదు రోజుల్లో అంగన్‌వాడీ కేం ద్రాలకు సెలవులు పూర్తవుతున్నందున పిల్లలకు మంచి బోధనతో పాటు మెను ప్రకారం పౌష్టికాహారాన్ని ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటికీ విద్యు త్ కనెక్షన్లు, మీటర్లు తీసుకోవాలని, కేంద్రాలకు మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయించుకోవాలని, ఇందుకు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఫ్యాన్ల వితరణ

గ్రంథాలయ సిబ్బందికి ఫ్యాన్లు అందజేస్తున్న నర్సింహులు యాదవ్

నారాయణఖేడ్, మే 28 : నారాయణఖేడ్‌లోని గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షు డు నర్సింహులు యాదవ్ బుధవారం ఫ్యా న్లను అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సదుపాయాలతో నిర్మించిన గ్రంథాలయాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తడి, పొడి చెత్త నిర్వహణ సక్రమంగా ఉండాలి

కంది, మే 28 : గ్రామాల్లో సేకరించే తడి,పొడి చెత్త నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంపీవో మహేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని కా శీపూర్‌లోని సెగ్రిగేషన్ షెడ్డును ఆయన పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. త